క్లుప్తంగా

స్ట్రాంగ్ రూంల పరిశీలన



స్ట్రాంగ్ రూంను పరిశీలిస్తున్న జేసీ కేతన్‌గార్గ్

ఉరవకొండ: స్థానిక ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూంలకు పార్లమెంట్ ఓటింగ్‌కు సంబంధించి వినియోగించే ఈవీఎంలు శనివారం చేరుకున్నాయి. వీటిని అత్యంత పటిష్ట భద్రత నడుమ అధికారులు తరలించారు. నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జేసీ కేతన్‌గార్గ్, గుంతకల్లు డీఎస్పీ శివభాస్కర్‌రెడ్డి, ఏఈఆర్‌ఓ శిరీష స్ట్రాంగ్‌రూంలను పరిశీలించారు. జేసీ మాట్లాడుతూ ఉరవకొండ 149 అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంలు 263 పోలింగ్ బూత్‌లలోని స్ట్రాంగ్‌రూంల్లో భద్రపరిచామన్నారు. స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. తహసీల్దార్ శ్రీనివాసులు, అర్బన్, రూరల్ సీఐలు సురేష్, ప్రవీణ్‌కుమార్, ఎస్‌ఐ రాఘవేంద్రప్ప పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌కు చేరిన ఈవీఎం యంత్రాలు



ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌కు చేరుస్తున్న దృశ్యం

రాయదుర్గం: పట్టణంలోని మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు శనివారం పార్లమెంట్ (ఎంపీ) అభ్యర్థికి చెందిన ఈవీఎం యంత్రాలు చేరాయి. వాటిని అన్ని రాజకీయ పార్టీ నాయకుల సమక్షంలో స్ట్రాంగ్‌రూంలో భద్రపరిచారు. ఏర్పాట్లను ఆర్‌ఓ కరుణకుమారి పర్యవేక్షించారు. అనంతరం ఆర్‌ఓ విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని 296 పోలింగ్ స్టేషన్లు ఉండగా, పార్లమెంట్ ఎన్నికలకు చెందిన 296 ఈవీఎంలు పట్టణంలో గుర్తించిన స్ట్రాంగ్ రూమ్‌కు చేర్చామన్నారు. ఒకటి రెండు రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఈవీఎం లు వస్తాయన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ను సీసీ కెమెరాల పర్యవేక్షణతో పాటు బీఎస్‌ఎఫ్ బలగాల పహారాలో ఉంచామన్నారు. ఫారం-6 క్లైమ్‌ల (ఓటరు నమోదుకు) స్వీకరణ ఈ నెల 15న ఆఖరితేదీగా ఎన్నికల కమిషన్ ప్రకటించిందన్నారు. ఏఆర్వో చిట్టిబాబు, అర్బన్, రూరల్ సీఐలు శ్రీనివాసులు, ప్రసాద్‌బాబు, ఇతర సిబ్బంది, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు



ప్రజలతో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసులు

బ్రహ్మసముద్రం : మండలంలోని నాగిరెడ్డిపల్లి, బ్రహ్మసముద్రం, భైరసముద్రం, వేపులపర్తి , పాలవెంకటాపురం గ్రామాల్లో డీఎస్పీ బి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో రక్షణ బలగాలతో పోలీసు కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో కళ్యాణదుర్గం సీఐ నాగరాజు , బ్రహ్మసముద్రం ఎస్‌ఐ పరుశు రాముడు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సమావేశంలో అంగన్‌వాడీ ఆయా



సమావేశానికి హాజరైన ఆయా కవిత

కుందుర్పి: కళ్యాణదుర్గంలో అమిలినేని సురేంద్రబాబు నిర్వహించిన టీడీపీ సమావేశంలో ఎర్రగుంట-1 అంగన్‌వాడీ ఆయా కవిత పాల్గొన్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు రామచంద్ర,మంజు,జయశింహ తదితరులుత తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులుగానీ, సిబ్బంది ఎన్నికల ప్రచారాల్లో పాల్గొన కూడదనే నిబంధనలు ఉన్నా కొందరు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. కవితపై చర్యలు తీసుకోవాలని ఎర్రగుంట వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం ఐసీడీఎస్ అధికారులకు ఫిర్యాదు చేశారు.

అమిలినేని వర్గీయుల దురుసు ప్రవర్తన

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గంలో టీడీపీ కార్యక్రమాలను స్థానిక మీడియా బైకాట్ చేసింది. రెండు రోజుల క్రితం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు నిర్వహించిన కురుబల ఆత్మీయ సమావేశంలో కవరేజీకి వెళ్లిన మీడియా (సాక్షి కాదు) ప్రతినిధులపై అమిలినేని వర్గీయులు దురుసురుగా ప్రవర్తించారు. ఏకంగా అమిలినేని నియమించుకున్న ప్రైవేట్ సైన్యం, ఫొటోగ్రాఫర్లు మీడియా ప్రతినిధులపై వాగ్వాదానికి దిగి 'మిమ్మల్ని కార్యక్రమానికి ఎవడు పిలిచాడంటూ...' అసభ్య పదజాలంతో తిట్ల దండకమందుకున్నారు. దీన్ని ఖండించేందుకు మీడియా ప్రతినిధులు ప్రయత్నించగా తోపులాటలో ఓ ఛానల్ రిపోర్టర్ సెల్‌ఫోన్ కూడా ధ్వంసమైంది. రిపోర్టర్లను నీచంగా చూడటంపై స్థానిక పాత్రికేయులు అమిలినేని తీరుపై మండిపడుతున్నారు. దీన్ని ఖండిస్తూ శనివారం టీడీపీ కార్యక్రమాలను బైకాట్ చేసి దూరంగా ఉన్నారు.

ఆశీర్వదించండి..అభివృద్ధి చేసి చూపిస్తా



కూడేరు: విశ్వేశ్వర రెడ్డి, శ్రీనివాసులును గజమాలతో స్వాగతం పలుకుతున్న దృశ్యం



కూడేరు: ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వర రెడ్డి

• ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వర రెడ్డి

కూడేరు: నేను ప్రజా సేవకుడిని.. ప్రజలందరికీ అందుబాటులో ఉంటా.. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి నన్ను గెలిపించండి.. కూడేరును అభివృద్ధి పథంలో నడిపిస్తానని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వర రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం కూడేరులో 'ఇంటింటికీ మన విశ్వన్న' కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజక వర్గ పరిశీలకులు, చిత్తూరు జెడ్పీ చైర్ పర్సన్ శ్రీనివాసులు, విశ్వేశ్వర రెడ్డి హాజరయ్యారు. మహిళలు హారతలు పట్టారు. అనంతరం విశ్వేశ్వర రెడ్డి ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో సంక్షేమ పథకాల ద్వారా అందించిన లబ్ధిని, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. పయ్యావుల కేశవ్ మాదిరి పట్టణాల్లో ఏసీ గదుల్లో ఉండడన్నారు. తాను అధికారంలో ఉన్నా..ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. టీడీపీ నేతలు డబ్బులు..ఇతర తాయిలాలతో ప్రలోభ పెటేందుకు వస్తారు.. వారి మాయ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు.

కూడేరు పంచాయతీలో రూ.35 కోట్లు లబ్ధి..

వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో కూడేరు పంచాయతీలో సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్షంగా లబ్ధిదారుల ఖాతాల్లోకి రూ.19.5 కోట్లు, పరోక్షంగా రూ.15.5 కోట్ల లబ్ధిని చేకూర్చిందని విశ్వేశ్వ రెడ్డి తెలిపారు. జగనన్న లేఅవుట్ల ద్వారా 204 మందికి స్థలాలు కేటాయించి, పక్కా ఇళ్లు నిర్మించినట్లు ఆయన తెలిపారు. షిర్డీ సాయిబాబా ఆలయం నుంచి సంగమేశ్వర స్వామి ఆలయానికి రూ.45 లక్షలతో సిమెంట్ రోడ్డు వేయించామన్నారు. రూ.35 లక్షలతో హెచ్‌ఎల్‌సీ కెనాల్ వైపు కుడి కాలువ పక్కన డ్రైనేజీ నిర్మించి, ట్రాన్స్ కో కార్యాలయం-స్టేట్ బ్యాంక్ మధ్య కొన్నేళ్లుగా నెలకొన్న మురుగు నీటి సమస్య పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీటీడీ బోర్డు మెంబర్ అశ్వర్థనాయక్, ఎంపీపీ నారాయణ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు తుప్పటి అశ్విని, వైస్ ఎంపీపీలు దేవ, సుబ్బమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు టి. వెంకటలక్ష్మమ్మ , మండల కో ఆప్షన్ సభ్యుడు సర్దార్ వలి,సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, నేతలు దేవేంద్ర, రాజశేఖర్, సంగప్ప, శంకర్ నాయక్, శివరావు, రామాంజనేయులు, రామదుర్గం క్రిష్టప్ప, మదన్ మోహన్ రెడ్డి, సత్యనారాయణ, తిమ్మారెడ్డి, కిష్టప్ప, నారాయణ రెడ్డి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నూతన కార్యాలయం ప్రారంభం



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కుందుర్పి: మండల కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని పార్టీ నియోజిక వర్గ ఇన్‌చార్జ్ ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి తదితరులు శనివారం ప్రారంభించారు. జెడ్పీటీసీ రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, వైస్ ఎంపీపీలు భీమిరెడ్డి, శ్రీలక్ష్మీ, సర్పంచులు మారుతేశ్వరీ, అతావుల్లా, గంగాధర, ప్రభాకర్, జగన్ ఎంపీటీసీలు గంగమ్మ, ఈరన్న, బసవరాజు నాయకులు మంజునాథ్, రాజగోపాల్, లింగప్ప, కరిగానిపల్లి తిప్పేస్వామి, స్టుడియో కిష్ట పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

శెట్టూరు: మండల కేంద్రానికి చెందిన జయరాములు (44) శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి నాయ కులు శివారెడ్డి, సోమనాథ రెడ్డి, రామకృష్ణ, తిప్పేస్వామి, ఎమ్మెస్ రాయుడు, హరినాథ రెడ్డి, చెవుల కిష్టప్ప, రామాంజనేయులు, వీరాంజనేయులు, రాజశేఖర్, టైలర్ వన్నూరుస్వామి, లింగప్ప, గురు, నాగేంద్ర బాధిత కుటుంబానికి రూ.10వేలు అందించారు.

చంద్రబాబు ఒక్క మంచి పనైనా చేశాడా?

• ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి



కొంతానపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం రూరల్: వైఎస్సార్‌సీపీ అధికారంలో కొచ్చిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి సాధ్యమైందని, టీడీపీని నమ్ముకుని ఓట్లేస్తే క్షామమేనని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. మండలంలోని కొంతానపల్లి, ఆర్బీ వంక, ఆర్బీవంక గొల్లలదొడ్డి, చదం, చదం గొల్లలదొడ్డి గ్రామాల్లో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, జెడ్పీటీసీ హొన్నె మల్లికార్జున, మాజీ ఎంపీపీ నాగరాజారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. సర్పంచులు విశ్వనాథ్ రెడ్డి, వెంకటేశులు, ఎంపీటీసీలు అరుణ్ కుమార్, శాంతాబాయి, నాయకులు ఆర్డీ కాంతారెడ్డి, శివారెడ్డి, పాటిల్ వెంకటరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, కృష్ణారెడ్డి, భీమన్న, దిలావర్ బాషా, కొంతానపల్లి తిప్పారెడ్డి, నాగరాజు, ఆర్బీవంక హేమ్లానాయక్ , స్వామి నాయక్, లోక్‌నాథ్ నాయక్, చదం గొల్లలదొడ్డి యర్రప్ప, గోవర్ధన, తిప్పేస్వామి, మంజునాథ, బాగూరప్ప, వంకాయల నాగప్ప, చదం గ్రామానికి చెందిన విజయ్ , నీలకంఠారెడ్డి , శంకర్ రెడ్డి, హనుమంతప్ప, రాయంపల్లి రామాంజనేయులు, ఉడేగోళం ఉలుగప్ప, వేపరాల నాగేంద్ర, బీఎన్ హళ్లి అయ్యప్ప, కొండాపురం రామన్న, గ్రామదట్ల రఘునాథ్ రెడ్డి, మెచ్చిరి చంద్ర, బొమ్మక్కపల్లి శ్యాం, ఆవులదట్ల ప్రహ్లాద, వెంకటేశ్ నాయక్, ఆంజనేయులు, జుంజురాంపల్లి నగేష్ , హనుమంతరాయుడు, మలకాపురం నాగరాజు, మల్లాపురం చంద్ర , పల్లేపల్లి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

కణేకల్లు: మూడు దఫాలు సీఎంగా పనిచేసిన చంద్రబాబు ప్రజలకు ఒక్క మంచి పని అయినా చేశాడా? అని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. శనివారం మధ్యాహ్నం మండలంలోని ఎస్.హనుమాపురం, సొల్లాపురం, పెనకలపాడు గ్రామాల్లో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, సొల్లాపురం సర్పంచు భాస్కర్‌రెడ్డి, పెనకలపాడు సర్పంచు రామాంజనేయులు, మాజీ ఎంపీటీసీ రమణారెడ్డితో కలిసి మెట్టు ఎన్నికల ప్రచారం చేశారు.

మోసం చేయడం బాబుకు వెన్నతో పెట్టిన విద్య..

హామీలతో ప్రజలకు ఆశ పెట్టి, అనంతరం పీఠం ఎక్కిన తర్వాత మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతోపెట్టిన విద్య అని మెట్టు విమర్శించారు. 2014 ఎన్నికల్లో 650 హామీలిచ్చిన చంద్రబాబు ఏ ఒక్క హామీనీ అమలు చేయలేదన్నారు. డ్వాక్రా రుణాలు మాఫీ, ఇంటికోద్యోగం.. ఇలా చెప్పుకుంటూ పోతే హామీలా చిట్టా చాలా ఉందన్నారు. మళ్లీ అధికార దాహంతో సూపర్ సిక్స్ పథకాలు, వలంటీర్లకు రూ.10 వేల జీతలంటూ ప్రజలకు మభ్యపెట్టేందుకు మీముందుకొస్తున్నారని అన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థతో ప్రజల గడపకే ప్రభుత్వ పాలన తెచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా చేసుకుందామని మెట్టు కోరారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ యంత్రకాయల వన్నూరప్ప, సొల్లాపురం మాజీ సర్పంచు గోపాల్‌రెడ్డి, పెనకలపాడు మాజీ సర్పంచు తిమ్మారెడ్డి, వైస్ సర్పంచు అనిల్‌కుమార్, నాయకులు సుంకన్న, పెన్నోబలేసు, ప్రసాద్, గుండ్లపల్లి ఎర్రిస్వామి, బోయ రాము, ఓబుళరాజు, సోమలింగారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, శివరామిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, జగన్నాథరెడ్డి, హర్షవర్ధన్, సంతోష్, కలేకుర్తి జయరామ్‌రెడ్డి, కాంట్రాక్టర్ ఖలందర్, పాటిల్ చెన్నకేశవరెడ్డి, మారెంపల్లి మారెన్న, ఆలేరి లక్ష్మీకాంతరెడ్డి, కేనిగుంట రామిరెడ్డి, సురేంద్ర, వడ్డేరవీంద్ర, ఉమమహేశ్వర్, రమేష్, నారాయణస్వామి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించుకుందాం



పార్వతీనగర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య, ఉమా మహేశ్వర నాయుడు

కళ్యాణదుర్గం: 'నేను కూడా మధ్య తరగతి కుటుంబానికి చెందిన వాడినే.. మీలాగా కష్టాలు అనుభవించాను.. వైఎస్సార్‌సీపీని గెలిపిస్తే కళ్యాణదుర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా' అని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య ప్రజలను కోరారు. శనివారం పార్వతీనగర్, జయ నగర్ కాలనీలలో పార్టీ నేత మాదినేని ఉమా మహేశ్వర నాయుడుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పథకాల లబ్ధిపై ఆరా తీశారు. ధోబీ, చిరు వ్యాపారులు, కిరాణా, హోటళ్లు, తోపుడు బండ్ల వ్యాపారులతో మాట్లా డారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ రాజ్ కుమార్, వైస్ చైర్మన్ జయంఫణి, ఎంపీపీ మారుతమ్మ, కౌన్సిలర్లు లక్ష్మన్న, తిమ్మక్క, రాము, అర్చన, సీనియర్ నాయకులు దొణస్వామి, సుధీర్, నరేంద్రరెడ్డి, తిరుమల వెంకటేశులు, రామాంజనేయులు, లాయర్ హనుమంతరెడ్డి, గణేష్, రామచంద్ర, గొల్లసూరి, రేవన్న, జేసీఎస్ కన్వీనర్ ఆంజనేయులు, దొణతిమ్మప్ప, అఫ్జల్, బిక్కిహరి, దివ్య, కిరీటి, ఎర్రిస్వామి, మంజు, పరంధామరెడ్డి, అంజి, మల్లికార్జున, నాయకులు నాగరాజు యాదవ్, ఇటుకల నాగరాజు, ఉమేష్, జైపాల్ రెడ్డి, బాబా, తిమ్మరాజు, మల్లికార్జున, ఆటో అంజి, అజయ్, వంశీ, పవన్, రాము, మల్లి, అక్కులప్ప, లాయర్లు హనుమంతరెడ్డి, నాగరాజు, సత్తి, మంజునాథ్ చౌదరి, చక్రవర్తి, జయరామిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ,కాంగ్రెస్ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



ఎమ్మెల్యే అభ్యర్థులు రంగయ్య, మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న దృశ్యం

బ్రహ్మసముద్రం: నియోజకవర్గంలో టీడీపీ , కాంగ్రెస్ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరికలు ఊపందుకున్నాయి. శనివారం పడమటి కోడిపల్లికి చెందిన 10 కుటుంబాలు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. టీడీపీ నుంచి రామ్మూర్తి , ఎర్రిస్వామి, మల్లికార్జున, కాంగ్రెస్ నుండి జడియప్ప, నరసింహులు, నాగరాజు, నరసింహమూర్తి , తిప్పేస్వామి తదితరులకు తలారి రంగయ్య పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎంపీటీసీ నరసింహులు, నాయకులు కొండాపురం రాము, మంజు , గోవిందు, పాలయ్య, మంజు హనుమంత పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: తిమ్మసముద్రం గ్రామానికి చెందిన పలు టీడీపీ కుటుంబాలు పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. స్థానిక పార్టీ నేత ఉమా మహేశ్వర నాయుడు క్యాంప్ కార్యాలయంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉమా మహేశ్వర నాయుడు తిమ్మసముద్రం గ్రామానికి చెందిన సుమారు 18 కుటుంబాలకు చెందిన వారిని ఆహ్వానించారు. పార్టీ నాయకులు దొడగట్ట నారాయణ, తలారి సత్తి, మంజునాథ్ చౌదరి, ఎంపీటీసీ ఓబయ్య, మల్లికార్జున పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: కంబదూరు మండలం రాళ్లఅనంతపురం గ్రామానికి చెందిన నాలుగు కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ నేత మాదినేని ఉమా మహేశ్వరనాయుడు సమక్షంలో శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు.

కళ్యాణదుర్గం: పట్టణంలోని 11వ వార్డుకు చెందిన టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. శనివారం 11వ వార్డు కౌన్సిలర్ తిమ్మక్క స్వగృహంలో స్థానిక టీడీపీ నాయకులు బోయ విష్ణు, సాధిక్ వలి, నాగరాజు, పెద్ద రామాంజి, బోయ లక్ష్మన్న, చిట్టిబాబు టీడీపీని వీడి రంగయ్య సమక్షంలో పార్టీలో చేరారు.

కణేకల్లు: బ్రహ్మసముద్రానికి చెందిన మైనార్టీ (దూదేకుల) సోదరులు నూర్బాషా దూదేకుల రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ సయ్యద్ బాజీ, గుంగుల భానుమతి ఆధ్వర్యంలో శనివారం వైఎస్సార్‌సీపీలో చేశారు. నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి క్యాంపు కార్యాలయంలో పార్టీలో ఆహ్వానించారు. దాదావలి, హుస్సేన్‌సాబ్, అల్లీపీరా, ఇస్మాం ఖల్, వన్నూరుసాబ్, మహబూబ్, అబ్దుల్, బీడీ మహమ్మద్, దాదాఖలందర్, అబ్దుల్‌సాబ్, ఇమామ్‌వలీతో పాటు టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. దూదేకుల సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షుడు మట్టిపాటి బాషా పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే గిరిజనుల సంక్షేమం

• టీటీడీ బోర్డు సభ్యుడు అశ్వర్థ నాయక్



శెట్టూరు మండలం మాకొడికి తండాలో ప్రచారం చేస్తున్న టీటీడీ బోర్డు సభ్యుడు అశ్వర్థ నాయక్



పూలకుంటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న మెట్టు విశ్వనాథరెడ్డి



ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న వాల్మీకి నాయకులు

కళ్యాణదుర్గం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే గిరిజనుల అభివృద్ధి సాధ్యమవుతుందని టీటీడీ బోర్డు సభ్యుడు అశ్వర్థ నాయక్ అన్నారు.శనివారం నియోజకవర్గంలోని చాపిరి, మాకొడికి, లక్ష్మంపల్లి, ఎస్.మల్లాపురం, నుసికొట్టాల తండాలలో కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్యకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గిరిజనులకు టీటీడీ బోర్డు సభ్యులుగా, శ్రీశైలం బోర్డు సభ్యులుగా అవకాశం కల్పించి, గౌరవించినట్లు తెలిపారు. జీవీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శివశంకర్ నాయక్, ఎంపీటీసీ వెంకట్రాంనాయక్, నాయకులు వెంకటేశ్ నాయక్, శూలా నాయక్, యోగా నాయక్, నాగేంద్ర నాయక్, బుచ్చా సుబ్రమణ్యం, రాజు, ధనుంజయ నాయక్, బాబు నాయక్, శ్రీనివాస్ నాయక్, మహేష్ నాయక్, బాగే నాయక్, కృష్ణా నాయక్, బుజ్జి నాయక్ పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: రాబోవు ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ యువనాయకుడు మెట్టు విశ్వనాథరెడ్డి కోరారు. మండలంలోని పూలకుంట, గౌనికుంట, 75 వీరాపురం గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతారెడ్డి, ఎంపీపీ భవాని, వైస్ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీలు ఈరన్న, గోవింద, సర్పంచులు ఉమేష్‌రెడ్డి, రమేష్, నాయకులు ఆర్డీ లక్ష్మీ కాంతారెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, గోనబావి ప్రతాప్‌రెడ్డి, తాళ్లకెర వీరభద్రారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవింద, సుధాకర్‌రెడ్డి, హనుమప్ప, రామప్ప, నింగప్ప, రవి, ఎర్రిస్వామి, మాజీ సర్పంచ్ రంగప్ప, మారెప్ప, రుద్రారెడ్డి, గోపాల్, గోవిందరెడ్డి ,శ్రీనివాసరెడ్డి, గోపి నాయక్, ఎల్లప్ప, సల్మాన్‌రాజు, గౌనికుంట మారెన్న, మాంతేశ్, భీమరెడ్డి, సిద్దప్ప, బీటీపీ హనుమంతు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు తిప్పేస్వామి, ఈశ్వరరెడ్డి, హరినాథరెడ్డి పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : మండలంలోని చెలిమేపల్లి , గోవిందయ్యదొడ్డి గ్రామాల్లో వాల్మీకి సంఘం నాయకులు శనివారం ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో వాల్మీకి నాయకులు చెలిమేపల్లి ఆంజనేయులు , సంజీవ , రామగిరి మండల కన్వీనర్ రమేష్ , పేరూరు మోహన్ బాబు,అనంతపురం కార్పొరేటర్‌లు లీలావతి, క్రిష్ణమూర్తి, భైరసముద్రం లక్ష్మన్న , వెంకటేశులు , మంజు,భద్ర , పిల్లలపల్లి అంజి , భీంరాజ్ , లింగమయ్య , భద్ర , తదితరులు పాల్గొన్నారు.

విజయ సంకల్పయాత్రకు స్పందన



ప్రచారంలో పాల్గొన్న ప్రణయ్‌రెడ్డి, నాయకులు

ఉరవకొండ: స్థానిక అంబేడ్కర్ నగర్‌లో శనివారం చేపట్టిన విజయ సంకల్పయాత్రకు జనం నీరాజనం పలికారు. ప్రచారంలో మహిళలు, యువత పెద్ద ఎత్తున కదం తొక్కారు. యువజన విభాగం రాయలసీమ జోనల్ చైర్మన్, యువనేత వై.ప్రణయ్‌రెడ్డికి స్వాగతం పలికారు. ప్రతి ఇంటా వెళ్లి ప్రచారం చేశారు. స్థానిక ఆర్ డబ్ల్యూఎస్ కార్యాలయం నుంచి ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, వార్డు సభ్యురాలు రేణుకమ్మ, గంగాధర్, లాలుస్వామి, దివాకర్, వై.జయరాములు, ధన, విక్కీ, యన్నప్ప, మోహన్, శంకరయ్య స్వాగతం పలికారు. అనంతరం ప్రణయ్‌రెడ్డి ఇంటింటా వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మార్కెట్‌యార్డు చైర్మన్ సుశీలమ్మ,ఉపసర్పంచ్ వన్నప్ప, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ జీఎంఎస్ మీరంబాషా, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, వార్డు సభ్యురాలు ఓబుళమ్మ, జీకె సుబ్బలక్ష్మి, పార్టీ యువజన విభాగం నాయకులు సింగాడి ధనరాజ్, వడ్లసలీం , పార్టీ మైనార్టీ విభాగం పట్టణ కన్వీనర్ పామిడి జాకీర్, కోఆప్షన్ సభ్యులు పామిడి సలీంలు పాల్గొన్నారు.

అంజన్నకు అభిషేకం



అలంకరణలో బసాపురం ఆంజనేయస్వామి

కూడేరు/బొమ్మనహాళ్: ప్రసద్ధి చెందిన నేమకల్లు అంజన్న, బసాపురం ఆంజనేయస్వామి ఆలయాల్లో శనివారం అభిషేకం చేశారు. ఈ సందర్భంగా స్వామివారి మూలవిరాట్‌ను అర్చకులు పట్టువస్త్రాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం చేశారు.

అటు వెళ్లారు.. ఇటు వచ్చేశారు!



కళ్యాణదుర్గం రూరల్: హుళికల్లుకు చెందిన వీరేష్, తిమ్మప్ప, రాము కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సమక్షంలో శనివారం చేరాయి. కాగా, ఈ కుటుంబాలు ఉదయం 10.30 గంటలకు టీడీపీలో అమిలినేని సురేంద్రబాబు సమక్షంలో చేరాయి. గంటసేపు కూడా కాకుండానే తిరిగి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. వీరిని రంగయ్య పార్టీలోకి ఆహ్వానించారు.ఎంపీటీసీ హనుమంతురెడ్డి, మల్లి మోహన్, దొణస్వామి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

15న కౌలు భూముల వేలం

వజ్రకరూరు: స్థానిక జనార్దన వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ఈనెల 15న సోమవారం ఉదయం 11 గంటలకు ఆలయాల భూములను కౌలుకు ఇవ్వడానికి బహిరంగ వేలం వేస్తున్నట్లు ఈ ఓ అంగదాల కృష్ణయ్య తెలిపారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో వివరాలు వెల్లడించారు.

14 మంది జూదరుల అరెస్ట్

గుమ్మఘట్ట: మండలంలోని నేత్రపల్లి గ్రామ సమీపంలో పేకాట స్థావరంపై స్పెషల్ బ్రాంచ్ పోలీసులు, గుమ్మఘట్ట పోలీసులు శనివారం సంయుక్తంగా దాడిచేశారు. రూ.1,30,352 నగదు, 13 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

మద్యం విక్రేత అరెస్ట్..

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని కొత్తూరు సమీపంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ప్రకాష్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు రూరల్ సీఐ చంద్రశేఖర్ తెలియజేశారు.

వివాహిత అదృశ్యం

కూడేరు: మండలంలోని కలగ్లకు చెందిన బోయ భారతి అనే వివాహిత శుక్రవారం కూడేరుకు వచ్చి మళ్లీ ఇంటికి వెళ్లకుండా అదృశ్యమైనట్లు పోలీసులు శనివారం తెలిపారు. భారతి ఆచూకీ లభించలేదని భర్త గోపాల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ముగ్గురికి తీవ్రగాయాలు

రాయదుర్గంటౌన్: రాయదుర్గం-కణేకల్లు రహదారి వీరాపురం గ్రామ సమీపంలో శనివారం సాయంత్రం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురు గాయపడ్డారు. ప్రమాదంలో రాయదుర్గానికి చెందిన ఎర్రిస్వామి, రాధమ్మ దంపతులు, మాల్యం గ్రామానికి చెందిన వన్నూరుస్వామి తీవ్రంగా గాయపడ్డారు. ఎర్రిస్వామి ఎడమకాలు దెబ్బతినగా, భార్య రాధమ్మకు గాయాలయ్యాయి. వన్నూరుస్వామి తలకు బలమైన గాయమైంది. ఎర్రిస్వామి, వన్నూరుస్వామిని మెరుగైన వైద్యం కోసం అనంతపురానికి తీసుకెళ్లారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోస్టర్ల విడుదల

కుందుర్పి: కుందుర్పిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఈ నెల 15న నాయీ బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం జరగనుంది. నాయీ బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశ పోస్టర్లను వైఎస్సార్ సీపీ నాయకులు, నాయీ బ్రాహ్మణులు శనివారం విడుదల చేశారు.